మట్టిగణపతులను ప్రతిష్ఠించాలి

విగ్రహాల పంపిణీలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్

అంబర్‌పేట/గోల్నాక, సెప్టెంబర్ 6: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని అందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఎస్బీఐ పార్కులో కాలనీ అసోసియేషన్, హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, ఎస్బీఐ కాలనీ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, ఏఎంఓహెచ్ డా.హేమలత, హైదరాబాద్ జిందాబాద్ కార్యదర్శి ఈరయ్య, ఉపాధ్యక్షులు మల్లం రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

చిక్కడపల్లి: మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని సిద్ధం శెట్టి అపార్ట్‌మెంట్ సమీపంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్‌తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించాలి

కాచిగూడ: పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం చెప్పల్‌బజార్, నింబోలిఅడ్డా తదితర ప్రాంతాల్లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, సుభాశ్‌పటేల్, అరవింద్,కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ రామాలయంలో..

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ రామాలయంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్ నెంబర్-4లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్‌తో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలు పూజించాలని ఆయన పిలుపునిచ్చారు .

సుందరయ్య పార్కులో ..

బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్, హైదరాబాద్ జిందాబాద్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరై పంపిణీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరలు పాల్గొన్నారు.

మట్టి గణేషులను పూజించాలి

కార్వాన్ /మెహిదీపట్నం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ,ప్రతి ఒక్కరూ మట్టి గణేషులను పూజించాలని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గుడిమల్కాపూర్ డివిజన్ కంటస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ అన్నారు.శుక్రవారం జీహెచ్ఎంసీ సర్కిల్ -13 అధికారులు కార్వాన్,గుడిమల్కాపూర్ డివిజన్‌లలో మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ చేశారు.

మట్టి వినాయకుల పంపిణీ

ఎస్బీఐ కాలనీ పార్కులో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

నాంపల్లి నియోజకవర్గంలో..

అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో శుక్రవారం మట్టి వినాయకులను జోరుగా పంపిణీ చేశారు.బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, గోల్నాక కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు తమ తమ డివిజన్లలో ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. నల్లకుంటలో హైదరాబాద్ జిందాబాద్, నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకులను పంపిణి చేశారు. జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ మారుతి దివాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఎన్‌సీఏ సలహాదారుడు రామకృష్ణారావు, అధ్యక్షుడు వి.మోహన్‌రావు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, జయసింహలు

సుందరయ్య పార్కులో ..

శివ్‌బాగ్ రోడ్డులో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు దేవర వంశీ తదితరులు

కాచిగూడలో..

ముషీరాబాద్ డివిజన్‌లో..ఎమ్మెల్యే ముఠాగోపాల్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే. లక్ష్మణ్, కార్పొరేటర్ పావని

నల్లకుంటలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న డీసీ మారుతీ దివాకర్

గోల్నాకలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య

అంబర్‌పేట పటేల్‌నగర్‌లో మటి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నదీంకాలనీలో జనరల్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్,డిప్యూటీ కమిషనర్ శశిరేఖ

మెహిదీపట్నం, సెప్టెంబర్ 6 : మహిళలు అన్నీ రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్-13 యూసీడీ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో మంజూరైన కిరాణ జనరల్ స్టోర్‌ను శుక్రవారం టోలిచౌకి నదీం కాలనీలో ఎమ్మెల్యే డిప్యూటీ కమిషనర్ శశిరేఖ,యూసీడీ డీపీవో లలితకుమారి,ఎంఐఎం నాయకులు మహ్మద్ హరూన్ ఫర్హాన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.

వర్షాల వల్ల ఇబ్బందులు లేకుండా చర్యలు

జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్

మెహిదీపట్నం సెప్టెంబర్ 6 :వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్ ఫస్ట్‌లాన్సర్ భోలానగర్‌వాసులు వర్షాల వల్ల కలుగుతున్న సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్ ఎంసీ అధికారులతో మాట్లాడి ఎమర్జెన్సీ బృందాలను రంగంలోకి దించి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు మామిడి సోమయ్య

ముషీరాబాద్, సెప్టెంబర్ 6: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వ తమ సొసైటీకి ఇళ్ల స్థలం కేటాయించాలని, ఇందుకు సంబంధించి ఒక ప్రకటన చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేసి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, వీరేశం, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీడీసీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ -12 అధికారులు అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆసిఫ్‌నగర్ డివిజన్ ఛోటి మసీద్ ఎదురుగా హుమాయూన్ నగర్ -1 ప్రభుత్వ పాఠశాల రోడ్డును రూ.45 లక్షల నిధులతో నిర్మిస్తున్న వీడీసీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ.మూసా ప్రారంభించారు. - మెహిదీపట్నం

ఆవిష్కరణ: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా అల్యుమ్ని క్లబ్ జోన్ 12 ఆధ్వర్యంలో ఆదర్శనగర్‌లో గల బిర్లా ఆడిటోరియంలో శుక్రవారం పముఖ బాల కథా సాహిత్య రచయిత దాసరి వెంకటరమణ రచన అమ్మ మనసు హిందీలోకి గుడ్ల పరమేశ్వర్ అనువాదం చేసిన మాకీ మన్ సంపుటిని దూరదర్శన్ విశ్రాంత డిప్యూటీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.అనంత పద్మనాభరావు ఆవిష్కరించగా సాహితీవేత్తలు చందన, చొక్కాపు వెంకటరమణ, జీవీ ఎం రాజు, వినయ్‌మెహతా, ప్రొఫెసర్ సుభద్ర, పి.నాగేశ్వరరావు, సురేంద్ర, రవిచంద్ర, సత్యవాణి పాల్గొని బాల సాహిత్య విశిష్టతను వివరించారు.- తెలుగు యూనివర్సిటీ

పండుగ వేళ.. గుడిమల్కాపూర్‌లో వినాయక చవితి సందర్భంగా రద్దీ ఉంటుందని తెలిసి కూడా పలు జిల్లాలు, పలు రాష్ట్రాల నుంచి వచ్చే పూల రైతులే కాకుండా నగరంలోని పలు ప్రాంతాల నుంచి పూలు కొనేందుకు ప్రజలు వస్తుంటారు. అయితే మార్కెట్‌కు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన మార్కెట్ అధికారులు , ట్రాఫిక్ పోలీసులు గాని ఏ మాత్రం పట్టించుకోలేదు. అందుకు భిన్నంగా రిటైల్ మార్కెట్ గేటుకు సాయంత్రం 5 గంటల వరకు తాళం వేయడంతో ఇబ్బందులు పడ్డారు. -కార్వాన్

సీసీ కెమెరాలు పంపిణీ

చెప్పల్‌బజార్ భారీ వినాయక మండప నిర్వాహకుడికి సీసీ కెమెరాలను అందజేస్తున్న ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌శ్యామ్, తదితరులు

కాచిగూడ: గణేశ్ నవరాత్రులను ప్రజలు శాంతియుత వాతావారణంలో జరుపుకోవాలని సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.శరత్‌శ్యామ్ విజ్ఞప్తి చేశారు. చెప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన భారీ వినాయక మండపానికి సీసీ కెమెరాలను నిర్వాహకుడికి శరత్‌శ్యామ్ అందజేశారు.

సమాజ్ ఓటరు నమోదు యథావిధిగా నిర్వహించవచ్చు

అబిడ్స్, సెప్టెంబర్ 6: ఎస్ఎస్‌కే సమాజ్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించవచ్చని, కాని లెక్కలు తేలే వరకు ఎన్నికలు నిర్వహించరాదని న్యాయస్థానం సూచించినట్లు సమాజ్ సభ్యులు రతన్ మహేష్ పేర్కొన్నారు. సమాజ్‌లో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే సూచనలు చేయడం జరిగిందన్నారు. సమాజ్‌కు చెందిన నిధుల గోల్‌మాల్ విషయమై ఏప్రిల్‌లో జరిగిన సమాజ్ సర్వసభ్య సమావేశంలో బహిష్కరించడం జరిగిందన్నారు.

11న రాష్ట్ర కార్యవర్గ సమావేశం

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 6. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.నాంపల్లి గృహకల్ప ఆవరణలోని సంఘ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వ ర్ అధ్యక్షతన జరుగుతుందని ఆయన వివరించారు.

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం

చిక్కడపల్లి :కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బైరు మల్లయ్య 4వ వర్ధంతిని శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు కొనియాడారు.

ఆగమన్ కార్యక్రమంలో .. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా నగర ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శ్రీ సాయి గణేశ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బద్దుల సత్యనారాయణయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు ఓం ప్రకాశ్‌యాదవ్,డాక్టర్ శిరిషాయాదవ్ నేతృత్వంలో శుక్రవారం రాత్రి నింబోలిఅడ్డాలో ఆగమన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్,కార్పొరేటర్లు పద్మా వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. -కాచిగూడ,సెప్టెంబర్ 6

సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో నేత్రదానంపై అవగాహన

సరోజినీదేవి కంటి ఆస్పత్రి ఆవరణలో నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు,సిబ్బంది

మెహిదీపట్నం సెప్టెంబర్ 6: నేత్ర దానానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ అన్నారు.శుక్రవారం మెహిదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైద్య ఆరోగ్య,కుటుంబసంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ నేత్ర దానంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ వాణి,ఆస్పత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని,ఆర్ఎంఓ నజాఫీ బేగం, హెచ్ఓడీ డాక్టర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి: ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్స్, వైకుంఠధామ నిర్మాణ కాంట్రాకర్లు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ శుక్రవారం నాంపల్లిలో గల పురపాలిక పరిపాలన కమీషనర్, సంచాలకుల కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం కాంట్రాకర్లు రవీందర్‌రావు, ఋషికేశ్వర్ రావు, సంపత్‌కుమార్‌లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. -తెలుగు యూనివర్సిటీ

నరకయాతన: శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి నాంపల్లి స్టేషన్ రోడ్‌లో రహదారి వర్షపునీటితో చెరువులా తలపించింది.ఆ దారి గుండా వెళ్తున్న వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు.కోఠిలోని 94 బస్‌స్టాప్ గల్లీలో ఓ చెట్టు కూలి అక్కడే పార్కింగ్‌లో ఉన్న కారుమీద పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేరు.- సుల్తాన్‌బజార్

నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

గణేష్ మండపాల నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

మెహిదీపట్నం సెప్టెంబర్ 6: గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని గోల్కొండ పోలీస్ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. గోల్కొండ,లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు,మైత్రి,పీస్ కమిటీ సభ్యులతో లంగర్‌హౌస్‌లో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీపీ సయ్యద్ ఫయాజ్ గణేష్ మండపాల నిర్వాహకులకు పలు సూచనలను చేశారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహాయసహకారాలు అందించి విజయవంతంగా నవరాత్రులు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు అనుమతులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సైదులు,రఘుకుమార్,అదనపు ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు పాల్గొన్నారు.

బాలిక లైంగిక దాడి కేసులో... జీవిత ఖైదు

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : ఫలక్‌నామా పోలీసు స్టేషన్‌లో నమోదైన లైంగిక దాడి కేసులో మీసాల రాఖేష్ (20) అలియాస్ చింటూకు జీవిత ఖైదు విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు జడ్జి టి.అనిత శుక్రవారం సంచలన తీర్పు వెల్లడించారు. సహజ మరణం పొందేంత వరకు జీవిత ఖైదుగా శిక్షను అనుభవించాల్సి ఉంటుందని, రూ.10వేల జరిమానా చెల్లించాలని తీర్పులో పేర్కొంది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 2 సంవత్సరాల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. బాలికకు రూ.5లక్షలు నష్టపరిహారాన్ని అందించాలని కోర్టు ఆదేశించిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంరెడ్డి పేర్కొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 6: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం గుర్తు తెలియని వృద్ధుడు (60)శుక్రవారం యాకత్‌పుర-డబీర్‌పుర రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో ఆ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తన్నట్లు సమ్మయ్య తెలిపారు.

వేర్వేరు రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ,సెప్టెంబర్ 6: కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలి నగదు, బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం నందినగర్‌కు చెందిన మనోహర్ భార్య ఎం.అశ్విని(30)కర్ణాటక సంపర్క్ క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తుండగా బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.42 వేలు, 2 సెల్‌ఫోన్లను దొంగిలించారు.శుక్రవారం కాచిగూడ రైల్వే పోలీసలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ నిమిత్తం మంచిర్యాల రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

అజంతా రైల్లో...

అజంతా రైల్లో ప్రయాణికురాలి ల్యాప్‌ట్యాప్, వెండి ఆభరణాలు మాయమాయ్యయి. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ,తాడేపల్లిగుడెంకి చెందిన కావ్యశ్రీ(25) అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా బ్యాగులో ఉన్న ల్యాప్‌ట్యాప్,6 గ్రాముల వెండి ఆభరణాలు, వాచ్‌లు, కార్డులను దొంగిలించారు. శుక్రవారం బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాంధేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.